TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 22 | 14- 4 - 2024 ఆదివారం | పేజీలు : 6 | వెల.4/-

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440




RNI: TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# టెర్రరిస్టులకు రూల్స్ లేవు

## మరి మనకెందుకు ఉండాలి



- రిప్లయ్ కూడా మనం అట్లనే ఇవ్వాలి
- ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించం
- పాకిస్థాన్ మాత్రం సొంతానికి వాడుకుంటోంది
- 2014 నుంచి భారత విదేశీ విధానంలో మార్పు వచ్చింది
- 26/11 దాడులకు ప్రతీకారం తీర్చుకోకుంటే ఎలా?
- మనల్ని టచ్ చేయాలంటే ఎవరైనా భయపడాలి
- కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్

పదేళ్లలో దేశ విదేశాంగ విధానంలో గణనీయమైన మార్పు వచ్చిందని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు ఈ మార్పే సరైన విధానమని చెప్పారు. ముష్కరులకు ఎలాంటి నియమాలు ఉండనప్పుడు.. దాడులకు ప్రతిస్పందన కూడా అలాగే ఉంటుందని స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని పుణెలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో జైశంకర్ పాల్గొన్నారు. ఉగ్రవాద ముప్పు, దేశ దౌత్య సంబంధాల వంటి అంశాలపై యువత అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. ఏయే దేశాలతో సంబంధాలు కొనసాగించడం కష్టంగా ఉందని అడగ్గా.. పొరుగున ఉన్న పాకిస్థాన్ అని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించేది లేదని దాయాదిని ఉద్దేశిస్తూ మరోసారి తేల్చి చెప్పారు.

### 2014 నుంచి విదేశీ విధానంలో మార్పు వచ్చింది..

పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తమ ప్రయోజనాలకు ఉపయోగిస్తోందని మనం మొదట్నుంచీ స్పష్టంగా ఉంటే అప్పుడు భారత విదేశాంగ విధానం భిన్నంగా ఉండేదని జైశంకర్ అభిప్రాయపడ్డారు. అయితే, 2014 నుంచి మన విదేశీ విధానంలో 50 శాతం మార్పు వచ్చిందని, అది కూడా ఉగ్రవాదంపై మనం స్పందించే తీరులోనే అన్నారు. ముంబయి దాడుల తర్వాత ఉగ్రవాదంపై భారత్ స్పందించాలని అందరూ అనుకున్నారని, ఆ సమయంలో పాకిస్థాన్‌పై దాడి చేయడం కంటే.. చేయకపోవడమే వల్లే ఎక్కువ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందన్నారు.

### అప్పుడు ప్రతీకారం తీర్చుకోకుంటే..

ఒకవేళ, 26/11 ముంబయి పేలుళ్ల వంటి ఘటన ఇప్పుడు జరిగితే దానికి మనం ప్రతీకారం తీర్చుకోకపోతే.. తర్వాతి దాడులను మనం ఎలా నిరోధించగలం అని ప్రశ్నించారు. 'సరిహద్దులకు ఆవల ఉన్నాం కదా.. మనల్ని ఎవరూ టచ్ చేస్తారని ముష్కరులు అనుకుంటున్నారు. అది నిజం కాదని మనం రుజువు చేయాలి. ఉగ్రవాదులుఎలాంటి రూల్స్ పెట్టుకుని దాడులు చేయరు.. అలాంటప్పుడు వారి చర్యలకు ప్రతిచర్యలు కూడా ఎలాంటి నియమాలకు లోబడి ఉండాల్సిన అవసరం లేదు'' అని కేంద్రమంత్రి అభిప్రాయపడ్డారు.



# బలమైన విపక్షం ఉండాలి

- అప్పుడే ప్రజల సమస్యలకు పరిష్కారం
- అంతులేని హామీలతో కాంగ్రెస్ గెలిచింది
- నెరవేర్చే వరకు వెంటాడి వేటాడతాం
- తాగునీటి, కరెంట్ కష్టాలు వచ్చాయి
- సర్కారుకు చిత్తశుద్ధి, నైపుణ్యం లేకనే..
- తెలంగాణకు బీజేపీ చేసిందేమీ లేదు
- మతం మత్తులో ఓటేస్తే పిచ్చోళ్లను చేస్తారు
- చేవెళ్ల ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్

రంగారెడ్డి

ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం ఉండాలని, అప్పుడే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతులేని హామీలు, ప్రలోభాలతో అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చడం లేదని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెసకే ఓటువేస్తే.. 'మేము పంగనామాలు పెట్టినా మళ్లీ మాకే ఓటు వేస్తున్నారు' అని వారు అనుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చాలంటే ప్రజలు ఓటుతో చురుకు పెట్టాలని సూచించారు. హామీల అమలు కోసం ప్రతిపక్షంగా తాము ప్రభుత్వాన్ని వెంటాడి వేటాడతామని అన్నారు. శనివారం చేవెళ్లలో బీఆర్ఎస్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు. "ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి. గెలిచిన ప్రభుత్వం ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటూ ధీమా కల్పించాలి. వారి ఆత్మవిశ్వాసం, గౌరవం పెంచేదిగా పాలించాలి. కానీ, రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు చూస్తే బాధ కలుగుతోంది. కాంగ్రెస్ పగ్గాలు చేపట్టి అయిదు నెలలవుతున్నా ఇప్పటివరకు హామీలను నెరవేర్చలేదు. ఒక్క పాలసీనీ అమలు చేయలేదు" అని విమర్శించారు. అధికార పార్టీకి చిత్త శుద్ధి, కార్యాచరణ లేవని, ఉన్న వసతులు, వనరులను వాడుకునే నైపుణ్యం కూడా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణలో పదేళ్ల కిందట ఉన్న పరిస్థితులు ఇప్పుడు మళ్లీ కనిపిస్తున్నాయని, చావు నోట్లో తలపెట్టి సాధించిన రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు ఆందోళనకు గురి చేస్తున్నాయని, ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### నీటి కోసం ఈ ఇబ్బందులు ఎందుకు?

తాము 24 గంటలపాటు కరెంట్ ఇచ్చి, అన్ని ప్రాంతాలకు పుష్కలంగా తాగునీరు అందించామని కేసీఆర్ చెప్పారు. ఇప్పుడు నీటి కోసం, కరెంట్ కోసం ప్రజలు ఇబ్బందులు ఎందుకు పడుతున్నారని ప్రశ్నించారు. దళితబంధు కింద తాము రూ.10 లక్షలు ఇస్తే.. కాంగ్రెస్ రూ.12 లక్షలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు ఒక్క బిడ్డకు కూడా దళిత బంధు, బీసీ బంధు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

# భూ కబ్జా నిరూపించండి రాజీనామా చేస్తా

- కేటీఆర్ ఆరోపణలకు దానం కౌంటర్
- వందల ఎకరాలు కబ్జా చేసింది వారే

తాను కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని దానం నాగేందర్ అన్నారు. ఓ టీవీ చానెల్ డిబెట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నన్ని రోజులు నాలా కబ్జా పెట్టాలని ప్రయత్నించారని.. తాము కబ్జా కానియలేదన్నారు. ప్రభుత్వ భూమి అనే బోర్డు మాయం చేసి కబ్జా స్థలాన్ని కలుపుకున్నారని ఆరోపించారు. దీనిపై స్పందించిన నాగేందర్ వందల ఎకరాలు కబ్జా చేసినట్లు వారిపైనే ఆరోపణలు ఉన్నాయని కౌంటర్ ఇచ్చారు. హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన తనకు ఇక్కడ ఏం జరుగుతుందో పూర్తి సమాచారం ఉంటుందన్నారు. బతకడానికి వచ్చిన వాళ్లకే పూర్తి సమాచారం ఉండదని కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాను కబ్జా చేశానని చెబుతున్న స్థలంలో ప్రభుత్వానికి సంబంధించిన బోర్డును దానం స్వయంగా చూయించారు.

# ప్రతి గింజనూ కొంటాం

## ఆందోళన వద్దు

- బోనస్‌పై త్వరలో విధి విధానాలు
- రైతులకు మంత్రి శ్రీదర్‌బాబు గుడ్ న్యూస్
- ఎన్నికల లబ్ది కోసమే బీఆర్ఎస్, బీజేపీ ఆరోపణలు
- ఈ సారి 12 లోక్‌సభ సీట్లు గెలువబోతున్నాం
- బీజేపీతోనే మాకు పోటీ... బీఆర్ఎస్‌కు మూడో ప్లేస్



వరి ధాన్యానికి ₹500ల బోనస్‌పై విధి విధానాలు రూపొందిస్తున్నామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన శనివారం మీడియా తో మాట్లాడుతూ.. ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన గ్యారంటీలన్నీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, పండించిన ప్రతీ గింజ ను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. కావాలనే ప్రభుత్వంపై బీఆర్ఎస్, బీజేపీ కుట్ర పూరి తంగా బురదజల్లే యత్నం చేస్తున్నాయని మండిపడ్డారు.

### ఎన్నికల్లో లబ్ధికోసమే ఆరోపణలు..

లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర చేస్తున్నాయన్నాయని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. అసలు బీఆర్ఎస్, బీజేపీ తమకు పోటీయే కాదన్నారు. రాష్ట్రంలో 12 సీట్లలో తాము జెండా ఎగరేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ వేగవంతంగా జరుగుతోందని, ఇందులో ఎవరెవరు ఉన్నారో త్వరలోనే బయటకు వస్తుందని చెప్పారు. తమ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడబోదని అన్నారు. అలాంటి సంస్కృతి తమకు లేదని శ్రీధర్‌బాబు .

## తెలంగాణ పొలిటికల్ లీగ్

# కప్ మాదే

- 17 లోక్‌సభ సీట్లు గెలువబోతున్నాం
- ఇండియా పొలిటికల్ లీగ్ లోనూ చాంప్స్ మేమే
- బీజేపీ ఎంపీ బండి సంజయ్ భవిష్యవాణి



తెలంగాణ రాష్ట్రంలో 17 సీట్లను గెలిచి టీపీఎల్ (తెలంగాణ పొలిటికల్ లీగ్) కప్ గెలుస్తున్నామని బండి సంజయ్ జోస్యం చెప్పారు. ఇండియా పొలిటికల్ లీగల్ కప్, టీపీఎల్‌లోనూ బీజేపీదే విజయం అని అన్నారు. ఎన్నికల ప్రచారంలో కరీంనగర్ లో నేడు జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా దేశంలో, రాష్ట్రంలో తమదే హవా అని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల టోర్నమెంట్‌లో కాంగ్రెస్ టీమ్‌కు ప్లేయర్లు కరువయ్యారని ఎద్దేవా చేశారు. టీమ్ సభ్యులున్నా బీఆర్ఎస్ తీవ్ర నిరాశలో ఉందని విమర్శించారు. వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. మోదీ పాలనలో కరోనా సమయంలో దేశ ప్రజలందరికీ ఉచితంగా వ్యాక్సిన్ ఇచ్చారని గుర్తుచేశారు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి రూ.12 వేల కోట్లు కేటాయించారని తెలిపారు. 370 ఆర్టికల్‌ను రద్దుచేసి కాశ్మీర్‌ను భారత్‌లో అంతర్భాగం చేశారని వెల్లడించారు.

# ఇరాన్‌కు విమానాలు బంద్

- ఎయిర్ ఇండియా నిర్ణయం
- ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధ మేఘాలు




డ్రోన్లు, క్షిపణులతో ఇజ్రాయెల్‌పై ఇరాన్ విరుచుకుపడుతుందన్న అంచనాలు పశ్చిమ ఆసియాలో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్ గగనతలం మీదుగా రాకపోకలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.దాంతో ఐరోపాకు వెళ్లే విమానాలు సుదీర్ఘ మార్గాలను ఎంచుకుంటున్నాయి. ఇతర దేశాల సంస్థలు కూడా ఇదే బాటపట్టాయని మీడియాలో కథనాలు వస్తున్నాయి.

### రంగంలోకి అమెరికా యుద్ధ విమానాలు, నౌకలు

ఇజ్రాయెల్‌కు సాయంగా ఎయిర్‌క్రాఫ్ట్ కేరియర్‌తో పాటూ యుద్ధ విమానాలను పంపించాలని అమెరికా అధ్యక్షుడు జో బైడన్ ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే ఎయిర్‌క్రాఫ్ట్ కేరియర్‌తోపాటు యుద్ధ విమానాలు, నౌకలను పెంటగాన్ రంగంలోకి దింపింది. ఇప్పటికే అమెరికాకు చెందిన యుద్ధ నౌకలు మధ్యదరా సముద్రంలో ఇజ్రాయెల్‌కు బయలుదేరాయి. భూ, వాయు మార్గాల్లో దాడులు చేసే క్షిపణుల్ని ఈ నౌకల ద్వారా పంపుతోంది. అంతే కాదు ఈ యుద్ధ నౌకల్లో దాడుల్ని ముందుగానే గుర్తించే అత్యాధునిక నిఘా పరిజ్ఞానం కూడా అందుబాటులో ఉంచింది. ఒకవైపు యద్ధం వద్దంటూ ఇజ్రాయేల్‌కు అమెరికా నచ్చజెపుతూనే భారీగా ఆయుధసాయం చేస్తున్నది .

### సిరియాపై ఇజ్రాయెల్ దాడితోనే టెన్షన్

కాగా, కొద్ది నెలలుగా ఇజ్రాయెల్‌హమాస్ మధ్య యుద్ధం జరుగుతోంది. ఈ క్రమంలోనే సిరియా రాజధాని డమాస్కస్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయంపై దాడి జరిగింది. ఈ ఘటనలో తమ సీనియర్ కమాండర్లు మృతి చెందినట్లు ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కోర్ వెల్లడించింది.
ఇది బెంజమిన్ నెతన్యాహూ సేనల పనేనని, ఈ నేరానికి వారు పశ్చాత్తాపపడేలా చేస్తామని ఇరాన్ సర్వోన్నత నేత అయతుల్లా అలీ ఖొమేనీ హెచ్చరించారు. అప్పటి నుంచి ఆ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి.

# బోరుబావిలో పడిన ఆరేళ్ల బాలుడు

- కొనసాగుతున్న సహాయక చర్యలు


ఉత్తరప్రదేశ్ సరిహద్దు సమీపంలోని రేవా జిల్లా మాణికా గ్రామంలో బాలుడు ఓపెన్ బోర్‌వెల్ దగ్గర ఆడుకుంటుండగా హఠాత్తుగా దాంట్లో పడిపోయాడు. దాదాపు బోరుబావి 70 అడుగుల లోతులో ఉంది. స్థానికుల సమాచారం మేరకు అధికారులు సంఘటనాస్థలికి చేరుకున్నారు. బాలున్ని రక్షించేందుకు స్టేట్ డిజాస్టర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఫోర్స్ బృందం సేవలందిస్తోందని రేవా కలెక్టర్ ప్రతిభా పాల్ తెలిపారు. అలాగే పైపు ద్వారా ఆక్సిజన్ లోపలికి సరఫరా చేస్తున్నట్లు అదనపు ఎస్పీ అనిల్ సోంకర్ తెలిపారు. అంతేకాకుండా బాలుడి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి సీసీటీవీ కెమెరాను కూడా పంపించినట్లు తెలిపారు. కాకపోతే కొన్ని అడ్డంకుల కారణంగా సీసీ కెమెరా బాలుడిని చేరుకోలేకపోయిందని చెప్పారు.

### త్వరలోనే బాలున్ని చేరుకుంటాం..

దాదాపు 70 అడుగుల లోతులో ఉన్న బోరుబావికి సమాంతరంగా గొయ్యి తవ్వుతున్నట్లు వెల్లడించారు.వారణాసి నుంచి నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాన్ని రప్పించామని.. త్వరగానే బాలుడిని చేరుకుంటామని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే అకాల వర్షం కూడా రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బంది కలిగించిందని అనిల్ సోంకర్ తెలిపారు. మరోవైపు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున సంఘటనాస్థలికి చేరుకున్నారు. ఇంకోవైపు బాలుడి తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. క్షేమంగా బయటకు రావాలని అందరూ ప్రార్థిస్తున్నారు.

## ఉప్పల్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ స్పందించడం లేదు





మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి, రామంతపూర్

ఉప్పల్ మండల్ రామంతపూర్ సాయి కృష్ణ కాలనీలో కరెంటు పోల్స్ వేసి సుమారుగా 25 సంవత్సరాలు అవుతుంది ఇప్పుడు వరకు కొత్త పోల్స్ వేయడం గాని మరమ్మత్తులు చేయడం గాని ఇప్పుడు వరకు ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వారు చేయలేదు పోల్స్ విరిగిపోయి కింద పడిపోయే చితికి పోల్స్ రావడం జరిగింది ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వాళ్లకి ఎన్నిసార్లు సాయి కృష్ణ కాలనీ తరఫున కాలనీవాసులు వెళ్లి వినతి పత్రం ఇచ్చిన కూడా ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వాళ్ళు స్పందించడం లేదు కాలనీవాసులు అందరూ త్రి ఫేస్ కరెంటు గురించి కొత్త పోల్స్ గురించి అదేవిధంగా ఎలక్ట్రికల్ మెయిన్ వైర్ అనేక సమస్యలతో కాలనీవాసులు ఉన్నారు ఇప్పటికైనా ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వాళ్ళు స్పందించి కాలనీలో కొత్త పోల్స్ వేయవలసిందిగా కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి, దేవులసాథ్, ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట

### పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్





మన సాక్షి గొంతుక /ఏప్రిల్ 13 ప్రతినిధి సి రం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

కొండమల్లేపల్లి మండలంలోని చింత చెట్టు తండాలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి,దేవులసాథ్ బాపూజీ మరియు ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని,స్వామి వారిని దర్శించుకున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ .ఆనంతరం ఎమ్మెల్యే ని ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి , %ుూజం% చైర్మన్ జాల నరసింహా రెడ్డి,డా. దూదిపాల వేణుధర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి , దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ,వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు ,మాజీ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్ ,దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి , మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మాజీ ఎంపిటిసి లాలు నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్ , ఎంపిటిసి రామావత్ జగన్నాయక్, మాజీ సర్పంచ్ భీమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో కోతలకు పాల్పడితే కఠిన చర్యలు

**- సకాలంలో సీఎంఆర్ బియ్యాన్ని అప్పగించండి**

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అన్ని మండలాల రైస్ మిల్లర్లు,లారీ కాంట్రాక్టర్స్ తో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్.చౌహాన్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ బ్యాగులను సరైన విధంగా నిర్వహించాలన్నారు.ఎక్కడ కూడా ఎలాంటి సమస్య రాకుండా చూడాలని రైస్ మిల్లర్లను కోరారు.అలాగే జిల్లా కలెక్టర్ ఇచ్చిన సూచనల ప్రకారం ఎక్కడైనా ధాన్యం కొనుగోళ్లలో తరుగు,తదితర అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైస్ మిల్లర్లు సకాలంలో ఎఫ్సీఐ కి ఇవ్వాల్సిన సీఎంఆర్ వానాకాలం బియ్యాన్ని అప్పగించాలన్నారు.ధాన్యం అన్ లోడింగ్ వేగంగా పూర్తిచేయాలన్నారు.ప్రతి కొనుగోలు కేంద్రాల వద్దకు లారీలను సకాలంలో పంపించాలని లారీ కాంట్రాక్టర్స్ ను ఆదేశించారు.ఎటువంటి ఆలస్యం చేయరాదన్నారు.ఎక్కడా ఎలాంటి నిర్లక్ష్యం తగదన్నారు.జిల్లాలో సీఎంఆర్ డెలివరీ 35 శాతంగా ఉందని తెలిపారు.ఈ సమావేశంలో డీసీఎస్ఓ రోజా రాణి,డీఎం సీఎస్ ప్రసాద్,డీటీ సీఎస్ లు శ్రీనివాస్,దేవా,రైస్ మిల్లర్లు,లారీ కాంట్రాక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

# ప్రభుత్వాలు మారిన సమస్యలు ఏమాత్రం పరిష్కారం కావడంలేదు

### సిపిఐ (ఎమ్మెల్ )మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్

చర్ల, ఏప్రిల్ 13, మన సాక్షి గొంతుక:

దుమ్ముగూడెం మండలంలోనీ చెరుపల్లి గ్రామంలో సిపిఐ (ఎమ్మెల్ మాస్ లైన్ పార్టీ ఎన్నికల జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండ చరణ్ కార్యదర్శి మాట్లాడుతూ దుమ్ముగూడెం మండల ప్రజలు రోజురోజుకీ పెరుగుతున్న స్థానిక సమస్యల వల్ల తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని దుమ్ముగూడెం మండల ప్రజలు అంటే ఏలుతున్న ప్రభుత్వాలకు ఎందుకు అంత చిన్న చూపు అని ఎన్ని ప్రభుత్వాలు మారినా యంతమంది ముఖ్యమంత్రులు (పాలకులు) వచ్చినా చర్ల మండల స్థానిక సమస్యలు ఏమాత్రం పరిష్కారం కావడంలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు దీనికి కారణం ఎవరు అని ప్రశ్నించారు పాలక ప్రభుత్వాలా లేక స్థానిక సమస్యలపై పట్టింపులేని ప్రతిపక్ష ఇతర రాజకీయ పార్టీలా లేక ప్రజలు గెలిపించిన ప్రజాప్రతినిధుల చేతగాని తనమా అనేది ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందనీ అన్నారు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారం పై వచ్చే ఎన్నికల్లో స్థానిక పార్టీలు నాయకులు స్పష్టతనివ్వాలనీ అన్నారు ఈ ప్రాంతంలోని పార్టీల నాయకులు మీ పార్టీల, పార్టీ రాష్ట్ర నాయకుల గొప్పతనాల గురించి పొగడట0 ఇతర పార్టీల ఆ పార్టీ నాయకులను విమర్శించడ0 దుసించడమే కాకుండా పదేపదే సంక్షేమ పథకాలను వల్లేవేయడ0 ప్రచారం చేయడానికే పరిమితం కాకుండా మన దుమ్ముగూడెం మండల ప్రజలు స్థానికంగా ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారంకై ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఏవిధమైన కృషి చేస్తారో ప్రజలకు భహాటంగా తెలపాలనీ అన్నారు స్థానిక సమస్యల పరిష్కారం కై కృషి చెయ్యని మాట్లాడనీ పార్టీలలు ప్రజా వ్యతిరేకతకు ప్రజా ఆగ్రహానికి గురి కాక తప్పదనీ హెచ్చరించారు మనం నిత్యం ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల పరిష్కారం గురించి మాట్లాడకుండా రాజకీయ నాయకులు ఓట్ల అడిగితే అడుగడుగున ప్రతిగటించ0డనీ ప్రజలకు పిలుపునిచ్చారు ఎన్నో సమస్యల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఎన్నో సమస్యలు పరిష్కారం అయితే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు గంగారం తులసమ్మ చెరువు కట్టపోయ్యాలి కాలువల ద్వారా రైతులకు నీళ్లు అందించాలి పర్ణశాల నుండీ మారాయిగుడెం గ్రామం వరకూ తాలిపేరు కాలవను పూడిక తియ్యాలి పర్మినెంట్ ఎంఈఓ నియమించాలి ఫైర్ స్టేషన్ నిర్మించాలి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంబిబిఎస్ డాక్టర్లను సరిపడా సిబ్బందిని పరికరాలను నాణ్యమైన మందులను అందించాలి రాత్రి పగలు 24 గంటల వైద్య సౌకర్యం క్రమం తప్పకుండా కల్పించాలి పోస్టుమార్టం రూమ్ నిర్మించాలి నిర్వహణ జరపాలి దుమ్ముగూడెం మండల కేంద్రంలో అదనపు వాటర్ ట్యాంకును నిర్మించాలి అలాగే మండలంలో ఉన్న అన్ని గ్రామాల మంచినీటి సమస్యలు పరిష్కరించాలి ప్రస్తుతం ఉన్న ట్యాంకుల స్థానంలో మరొక ట్యాంకులను నిర్మించాలి సీతమ్మ సాగర్ ప్రాజెక్టులో మునిగిపోయిన ప్రతి భూమికి నష్టపరిహారం చెల్లించాలి వలస ఆదివాసీల గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా ప్రకటించాలి సర్టిఫికెట్లు ఇవ్వాలి పోడు భూములకు పట్టాలి ఇవ్వాలి వారి సమస్యలు పరిష్కరించాలి దళితుల అభివృద్ధికై ఇచ్చిన అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలి గిరిజన కల్లుగీత కార్మికుల అభివృద్ధికి పాటుపడాలి ఐదు ఎకరాల భూమి ఇచ్చి తాడిచెట్ల పెంపకానికి ప్రభుత్వం సహకరించాలి అంబేద్కర్ కొమరం భీమ్ జ్యోతిరావు పూలే ల పేర్లతో అభ్యుదయ భవనాలు నిర్మించాలి మండలంలో అసంపూర్ణంగా ఉన్న మిషన్ భగీరథ పనులను పూర్తి చేయాలి అంతర్గత రోడ్ల నిర్మాణం చేయాలి మండలంలో సదరం క్యాంపు నిర్వహించాలి ప్రభుత్వమే రైతులకు వ్యవసాయ మోటార్లు ఉచితంగా ఇవ్వాలి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి లూటీ అవుతున్న ప్రజా సంపద (గ్రావెల్ మట్టి ఇసుక వంటి వాటిని) నీ కాపాడడానికి ప్రత్యేక బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి చెక్ పోస్టులు ఏర్పాటు చేయ్యాలి గ్రామాలలో మూఢనమ్మకాల, మూడ ఆచారాల నిర్మూలనకై నిరంతర%శీ% ప్రజలను చైతన్య పరిచేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలి ఎవైర్నెస్ సదస్సులు ఏర్పాటు చేయాలి పూర్తి చేయాలి ప్రతి గ్రామ పంచాయతీకి ఒక గ్రంథాలయాన్ని మినీ హెల్త్ సెంటర్ ని ఏర్పాటు చేయాలి చర్లలో పర్మినెంట్ ఆట స్థలానికి అణువుగా ఉన్న ఐదు ఎకరాలు భూమిని ప్రభుత్వం కొని కేటాయించాలి అసంపూర్ణంగా కాటాయి గూడెం లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలి రైతులకు ఇచ్చే ప్రభుత్వ సంక్షేమ పథకాలు కౌలు రైతులకు కుడా వర్తింపచేయాలనీ అన్నారు ఇన్ని సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఈ సమస్యల పరిష్కారంపై ఎందుకు ఇక్కడున్న పార్టీలు పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు నోరు విప్పడం లేదో అర్థం కావడం లేదు అనీ అన్నారు రాజకీయాలు ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని కేవలం మీ జండాలు ఎత్తడానికే మీకు జేజేలు కొట్టడానికే ర్యాలీలు తీయడానికే ప్రజలను ఉపయోగించుకోవడం అన్యాయం అని ఈ ఎన్నికల సందర్భంగా అయన ఈ సమస్యల పరిష్కారానికి పోటీలో ఉండే పార్టీలు అభ్యర్థులు స్పష్టమైన వైఖరి తెలియజేయాలని అన్నారు లేని ఎడల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ బాధిత ప్రజానీకాన్ని ఐక్యం చేసి ప్రజల తరఫున నిలబడుతుందని అన్నారు వచ్చే ఎన్నికల్లో ప్రజలను ప్రతిపక్ష పాత్రలో నిలబెడుతామని ప్రజల సమస్యలను గాలికి వదిలేసి పబ్బంగడుపుకునే ఈ కుటిల రాజకీయాలను ప్రజలలో బట్టబయలు చేసి ఈ రహస్య విషపు కుండను బద్దలు కొడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ దుమ్మగూడెం మండల కార్యదర్శి దాసరి సాయన్న పార్టీ డివిజన్ నాయకులు మునిగల శివ, శాంత పార్టీ సభ్యులు వీరస్వామి ఇంకా భద్రయ్య పార్వతి తదితరులు పాల్గొన్నారు




## మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగ కార్యక్రమం విజయవంతం

మన సాక్షి గొంతుక ప్రతినిధి /మొయినాబాద్ రూరల్

మొయినాబాద్ మండలం లోని హిమాయత్ నగర్ గ్రామం లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో, SVEEP . క్రమబద్ధమైన ఓటర్ల విద్య ఎన్నికల భాగస్వామ్యం కార్యక్రమం,నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా మహిళా సంఘాల సభ్యులు రంగోలి మెహింది వేయడం లో పాల్గొన్నారు, అనంతరం ఓటరు ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించరు, ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి గ్రామ సంఘం ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేసారు , మొదటి బహుమతి కె శివలీల రెండవ బహుమతి ఎలగని నవనీత మూడవ బహుమతి పూడూరు వాణి లకు అందజేశారు ఈ కార్యక్రమం లో మహిళా సంఘాలు రాజ్యాంగ పరిరక్షణకోసం ఉత్సహంగా పాల్గొన్నారు మొయినాబాద్ మండల APM అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనజర్ రవీందర్ ఓటు హక్కు అనేది పౌరులందరికి తెలిచేయాలి అందుకోసం ఇలాంటి కార్యక్రమలు నిర్వహిస్తున్నామన్నారు ప్రతి ఒక్కరు రాజ్యాంగ బద్దంగా ఓటును వినియోగించు కొవలన్నారు. వీరిలో CC కమ్యూనిటీ కో ఆర్డినేటర్ జంగయ్య, BLO బూత్ స్థాయి అధికారి పూడూరు లక్ష్మి VOA గ్రామ సంస్థల సహాయకులు శ్రీ కన్య లావణ్య సునంద మండల సమఖ్య అధ్యక్షులు అశ్విని కార్యదర్శి శ్రీయ కుమారి అంగన్వాడీ టీచర్ కవిత హిమాయత్ నగర్ గ్రామ సంఘం అధ్యక్షులు మహేశ్వరీ రాజకుమారి పాల్గొన్నారు .






# ఓ వయసుపోరగా యూట్యూబ్ పాట ప్రోమో విడుదల

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (ఏప్రిల్ 13):

కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి జనగామ)ఆధ్వర్యంలోదివంగత అభ్యుదయ రచయిత జి.వై.గిరి రచించిన ఓ వయసు పోరగా యూట్యూబ్ పాట ప్రోమో శనివారం విడుదల చేశారు.గత నాలుగు దశాబ్దాల క్రితం జి.వై.గిరి సామాజిక అసమానతలపై రాసిన ఈ గీతం ఇటీవల జనగామ పరిసరాలలో పాటనుగుణంగా చిత్రీకరించారు.ఈసందర్భంగా పాట నిర్మాణకులు జి.కృష్ణ మాట్లాడుతూజనగామ కేంద్రంగా ప్రారంభించిన సిసిసి జనగామ యూట్యూబ్ ఛానెల్ ను సబ్స్క్రైబ్ చేసుకుని పాటను ప్రజలు వీక్షించాలని,గతంలో ఈ ఛానల్ ద్వారా డాక్టర్ మాచర్ల బిక్షపతి కలి అన్నం చేపల పులుసు,చిలుమోజు సాయికిరణ్ మారాలి బహుజన పాట విశేషంగా యూట్యూబ్ ప్రేక్షకుల బహుళాదరణ పొందిందని,ఓ వయసు పోరగా అనే ఈ పాటను సైతం ఆదరిస్తారనే ఆశాభావాన్ని జి కృష్ణ వ్యక్తం చేశారు.ఈ పాటకు సాంకేతిక నిపుణులు రచన జి.వై.గిరి, సమర్పకులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి,రేణుకుంట్ల మురళి,గానం అభినయం జి.కృష్ణ, మ్యూజిక్, డైరెక్షన్ చిలుమోజు సాయికిరణ్,డిఓపి నేనావత్ దశరథ నాయక్ లక్ష్మీ ప్రసన్న డిజిటల్ స్టూడియో,ఎడిటింగ్ ప్రవీణ్ బుజ్జి, నటులు అయిలా సోమనర్సింహచారి,పెట్లోజు సోమేశ్వరాచారి,రేణుకుంట్ల మురళీ, లగిశెట్టి ప్రభాకర్,డాక్టర్ వేముల సదానందం,పొట్టబత్తిని భాస్కర్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,రెడ్డి రత్నాకర్ రెడ్డి, సంగోజు సాయికుమార్,కొట్టే శ్రీలత నటించారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం.

- ముదిరాజులను బీసీ -డి నుండి ఏ లోకి మార్చేలా త్వరలోనే ప్రకటన.
- ముదిరాజుల కమ్యూనిటీ భవననిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే.
- ముదిరాజులకు సముచిత స్థానం కల్పిస్తాం.
- నియోజకవర్గం ముదిరాజుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే.




మన సాక్షి గొంతుక :షాద్ నగర్

షాద్ నగర్:గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ముదిరాజులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని అన్నారు నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.శనివారం ముదిరాజులతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,, ముదిరాజులను బీసీ -డి గ్రూప్ నుండి ఏ కు మార్చేలా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, అందుకు కావాల్సిన విధివిధానాల రూపొందిస్తామని హామీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని,అందుకనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు.అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవెర్చి ప్రత్యేక స్థానం కల్పించడానికి మా ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. నియోజకవర్గంలో ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు.ముఖ్యంగా ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మతల్లి దేవాలయం విషయంలో ప్రభుత్వం చేసిన పొరపాట్లను గుర్తించామని, ఆ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.ఈ సమావేశంలో ఆంచరాములు ముదిరాజ్, తుమ్మల గోపాల్ ముదిరాజ్, అందే మోహన్ ముదిరాజ్, మంగ మధు ముదిరాజ్, శ్రీధర్ వర్మ ముదిరాజ్, బుద్ద నరసింహ ముదిరాజ్, రావుల పెంటయ్య ముదిరాజ్, కేశంపేట అనసూయమ్మ ముదిరాజ్, బైరమోని మహేష్ ముదిరాజ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, మంగ అశోక్ ముదిరాజ్, గుడాలగిరి ముదిరాజ్, బైరమోని సతీష్ ముదిరాజ్, పూజారి మల్లేష్ ముదిరాజ్, సురమోని యాదయ్య ముదిరాజ్, మరియు పలు మండలాల చెందిన ముదిరాజ్ నాయకులు ముదిరాజ్ పెద్దలు పాల్గొన్నారు.

# మాల మహానాడు చెన్నూర్ మండల అధ్యక్షుడుగా తోకల రమేష్ ఎన్నిక



మన సాక్షి గొంతుక ఏప్రిల్ 13(చెన్నూర్)

తెలంగాణ మాల మహానాడు చెన్నూరు మండల అధ్యక్షుడుగా తోకల రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేష్ రమేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తోకల రమేష్ మాట్లాడుతూ, తనకు ఇచ్చిన ఈ భాద్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ, తమ హక్కులకై పోరాడుతూ మాలల బలోపేతానికి కృషి చేస్తానని, మహనీయుడు అంబేద్కర్ ఆశయసాధనకై ఆయన చూపిన బాటలో నడుస్తామని రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కుంబాల రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి మల్లన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్ట మధూకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దమ్మ నారాయణ, చెన్నూరు మండల నాయకులు తిరుపతి, సమ్మయ్య, సారయ్య, సురేందర్,మొగిలి స్వామి పాల్గొన్నారు.

# పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి గౌడ కుటుంబానికి అండగా ఉంటాం

ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు చిలివేరు అభిగౌడ్




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ టౌన్ ఆంధ్రజ్యోతి పాత్రికేయులు శ్రీకాంత్ గౌడ్ తల్లి ఇటీవల మరణించిన విషయం విధితమే.భువనగిరి పార్లమెంటు కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్.ఎస్.యు.ఐ జనగామ జిల్లా అధ్యక్షుడు చిలివేరు అభిగౌడ్,జిల్లా ఇంచార్జి రాహుల్ గౌడ్ శ్రీకాంత్ తో ఫోన్ లో మాట్లాడి చామల కిరణ్ కుమార్ రెడ్డి వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా అభిగౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి గౌడ కుటుంబానికి ఏ ఆపద వచ్చిన వారికి అందుబాటులో ఉండి వారికి వారి కుటుంబానికి జీవితాంతం తోడు ఉంటా అన్నారు.సమాజంలో అందరూ తమ కుటుంబ సభ్యులే అని నిరంతరం మాకు వారు చెబుతున్నారు అన్నారు.అలాంటి వ్యక్తి మాకు తోడుగా నిలబడ్డందుకు గౌడ కుటుంబాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాం అన్నారు.

# మల్కాజ్గిరి పార్లమెంట్ లో గెలిచేది కాంగ్రెస్ అభ్యర్థి

మన సాక్షి గొంతుక ఏప్రిల్ 13 (కీసర మండలం):

మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గారి గెలుపు కొరకు శనివారం మేడ్చల్ నియోజకవర్గం దమ్మాయిగూడ మున్సిపాలిటీ లోని 1,2,3 వ వార్డ్ లో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గోగుల సరిత వెంకటేష్ గారు, దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రెసిడెంట్ ముప్పా రామారావు, శ్రీనివాస్,శోభరాణి, ఈగ శ్వేత రాజు, వరగంటి వెంకటేష్,యాదగిరి గౌడ్,శ్రీకాంత్ రెడ్డి, సుమేష్,మరియు మునిసిపల్ కార్యవర్గం పాల్గొనడం జరిగింది.



# గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపిస్తాం...

- ఉద్యమకారుల మద్దతు కాంగ్రెస్ కె..
- పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్



మన సాక్షి గొంతుక పెద్దపల్లి :

మంథని నియోజకవర్గ స్థాయిలో సర్గీయ శ్రీ పాదరావు 25వ వర్ధంతి సందర్భంగా మరియు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం శివకిరన్ గార్డెన్లో జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఈ కార్యక్రమనికి వచ్చి రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి వారిని సాలువతో సన్మానం చేసి పలు డిమాండ్లతో కూడిన పత్రాన్ని ఇచ్చిరు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని పెద్దపెల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు ప్రజా ప్రభుత్వంలో తమను గుర్తించి న్యాయం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం , మంథని డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి , పెద్దపల్లి పార్లమెంటు కన్వీనర్ బత్తుల శంకర్ , రాష్ట్ర కార్యదర్శి అక్కపాక లక్ష్మి , దొబ్బేటి చంద్రకళ , మూషిక ఈశ్వర్ అక్క , జిల్లా కార్యదర్శి బుర్ర స్వరూపా , అద్వజర్ , బొల్లవరం భాస్కర్ రావు , జాడి జంపయ్య , పల్లే రాజయ్య , ఇట్టేం గట్టయ్య యాదన్ , జిమ్మిడి కొండయ్య , కాజీపేట సాంబయ్య , రామడుగు మారుతి , మంథని విజయకుమార్ , కందుల సదాశివ్ , కందుల అశోక్ , వీర్ల రవీందర్ , తాటి బుచ్చయ్య గౌడ్ , మట్ట రాజయ్య , మాస్క్ రాజు , గుర్రం దేవేందర్ , రోడ్డ లింగయ్య , గాజుల శ్రీనివాస్ , టూన్ల సారయ్య , గుడిసె గట్టయ్య , గొర్రె రమేష్ , కుడిమెథ సరస్వతి ,చంటి నరసమ్మ ,గుర్రం స్వరూప , జాడి విజయ,పరళ విజయ , ఎండి ఖలీజా,మారం సువచ్చల,లింగన్నపేట సారదా,కండెల సమ్మయ్య , అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుల, మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా

**నేడు భారతరత్న, విశ్వరత్న డా. అంబేద్కర్ గారి జయంతిని అన్ని గ్రామాలలో విజయవంతం చేద్దాం**

**టీఎస్ఎస్ఓ అధ్యక్షులు లక్ష్మి నివాస్**

రాజేంద్ర నగర్ :ఏప్రిల్ 13/మన సాక్షి గొంతుక



తెలంగాణలోని అన్ని గ్రామాలలో భారత రాజ్యాంగ నిర్మాత, విశ్వ రత్న, భారతరత్న బోధిసత్వ, పరమ పూజ్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతిని కుల మతాలకు అతీతంగా అన్ని గ్రామాలలో విజయవంతం చేయ డానికి గ్రామం నుండి మండల కేంద్రాలలోకి, అదే విధంగా మీ గ్రామంలోని డా అంబేద్కర్ గారి విగ్రహం దగ్గరకు తరలివచ్చి ప్రతి ఒక్కరు మన తండ్రి డా అంబేద్కర్ గారి జయంతి ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్ ఎస్ ఓ లక్ష్మి నివాస్ అధ్యక్షులు తెలిపారు.

# స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ బిజెపి ఐ.టి,సోషల్ మీడియా కో- కన్వీనర్ గా గుర్రపు సాయి ప్రసాద్



నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు దశమంత్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/స్టేషన్ ఘన్పూర్:

సంస్థాగత నిర్మాణంలో భాగంగా భారతీయ జనతా పార్టీని అభివృద్ధి చేసే దిశలో భాగంగా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ బిజెపి ఐ.టి మరియు సోషల్ మీడియా కో-కన్వీనర్ గా గుర్రపు సాయి ప్రసాద్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు డా.ఆరుట్ల దశమంత్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా సాయి ప్రసాద్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు దశమంత్ రెడ్డి,బీజేపీ సీనియర్ నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.పార్టీ అభివృద్ధి కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తూ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడిప్రవేశపెడుతున్న పథకాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తూ,బూత్ స్థాయినుండి బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

- టీఎస్.యుటిఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు
- ఘనంగా టీ.ఎస్.యు.టిఎఫ్ ఆవిర్భావ వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని టీఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు పిలుపునిచ్చారు.శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని టీఎస్.యుటిఎఫ్ కార్యాలయంలో యూటీఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు.అధ్యయనం, అధ్యాపనం,సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు.ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి కృషి చేయాలి అన్నారు.సంఘం ఆధ్వర్యంలో బడిబాట ద్వారా గ్రామాల్లో గడపగడపకు తిరిగి విద్యార్థులను నమోదు కృషి చేస్తామన్నారు.ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పిల్లలకు విద్యనందిస్తూ బడులను బలోపేతం చేసుకోవాలన్నారు.హక్కులతో పాటు బాధ్యతలను నిర్వహించాలన్నారు. అంతకుముందు టీఎస్.యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ ఉపాధ్యాయులు ఉప్పలయ్య ఆవిష్కరణ చేసి యుటిఎఫ్ పతాకానికి వందనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శులు కృష్ణ ,శ్రీహరి,మండలాల బాధ్యులు శ్రీనివాస్, కనకయ్య,ఉప్పలయ్య,దామోదర్ రెడ్డి ,భాస్కర్,నర్సింహులు,సద్గుణ చారి,నర్సింహులు,రవీందర్,రాజమల్లు, రమేష్, శ్రీనివాస్ రెడ్డి,బాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పథకాలను ఐక్యరాజ్యసమితి మెచ్చింది



**మన సాక్షి గొంతుక :చేవెళ్ల**

చేవెళ్ల పార్లమెంట్ కేంద్రం వేదికగా బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పార్లమెంట్ ఎన్నికల శంఖారావం ప్రారంభించారు. మండల కేంద్రంలోని ఫర ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో శనివారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నిస్తూనే బిజెపి పార్టీ మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుతుందన్నారు. కరెంట్ రైతు సమస్యలే ప్రధాన అంశంగా సభలో చర్చించారు. అంబేద్కర్ జ్యోతిరావు పూలేచూపించిన మార్గంలో 70 ఏళ్లలో లేనటువంటి 1100 పాఠశాలలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలుగా మార్చినమన్నారు. విదేశాల్లో చదివే విద్యార్థులకు 20 లక్షల ఓఆర్సీ స్కాలర్షిప్లు ఇచ్చామని కాంగ్రెస్ ప్రభుత్వం ఓవర్సీ స్కాలర్షిప్లు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న తులం బంగారం ఏమైదని ప్రశ్నించారు.

గత పథకాలు కొనసాగిస్తారా. లక్ష 30 వేల మంది దళిత బిడ్డలతో సెక్రటేరియేట్ ముందు ధర్నా చేస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నిస్తేనే సమస్యలు పరిష్కరించబడతాయని ప్రభుత్వాలను ప్రశ్నించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో బలహీన వర్గాలకు చేయూతనందించమన్నారు. 11సం క్రితం దారుణమైన స్థితి ఉండేదని రైతన్ననికి పరిశ్రమలకు ఐటీ రంగానికి 24 గంటల కరెంటు సరఫరా చేసామన్నారు. కెసిఆర్ పక్కకు పోగానే కరెంట్ ఎందుకు పోతుందని ప్రభుత్వాన్ని నిలదీశారు. మిషన్ భగీరథ అద్భుతమైన బ్రతకమనిఐక్యరాజ్య సమితి గర్వించదగ్గ పథకమన్నారు. నగరంలో ట్యాంకర్ బోర్ ఎందుకు వేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి ప్రశ్నించే అంకుశం కావాలి. ప్రభుత్వ మెడలు వంచే మునదేలిన అంకుశం కాసాని జ్ఞానేశ్వర్రావు అన్నారు. రైతుబంధు రైతు బీమా 500 బోనస్ ఇస్తలేరనిప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం అన్నారు. కాసాని జ్ఞానేశ్వరరావు ముదిరాజ్ మంచి అనుభవం ఉన్న వ్యక్తి అన్నారు. రంజిత్ రెడ్డి ఎందుకు పార్టీ మారిండని ఆయన పొద్దు తిరుగుడు పువ్వా అని ఎదవ చేశారు.అధికారం కోసమా పైరవీల కోసమా పదవుల కోసమా అని ప్రశ్నించారు.రైతు పంటల కొంటానన్న కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగి పంటకు మద్దతు ధర

**- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే లక్ష 30 వేల మంది దళితులతో సెక్రటేరియట్ ముందు ధర్నా చేస్తా.**

**- బిజెపిలోకి వస్తే మోడీ! లేదంటే ఈడి! ఇదేనా ప్రజాస్వామ్య దేశంలో బిజెపి తీరు.**

**- మహిళలకు స్కూటీలు ఇస్తానన్న కాంగ్రెస్ రాష్ట్రాన్ని లూటీ చేస్తుంది.**

**- చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో కాసాని జ్ఞానేశ్వర్ రావు ముదిరాజ్ గెలుపు బీసీలకు మలుపు.**

**- ఏడు మండలాలతో సహా ఐటిఐఆర్ సీలేరు ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ కు అప్పజెప్పిన ఘనత బిజెపి.**

**- పార్లమెంట్ ఎన్నికల ప్రజా ఆశీర్వాద సభలో వెల్లడించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.**

ఎందుకు ఇవ్వలేదని రైతుల పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. 420 వాగ్దానాలు చేశారని మహిళలకు స్కూటీలు కొనిస్తామని రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు ఎందుకు తగ్గిపోయాయని ప్రశ్నించారు. లక్షల మంది బతికే రియల్ ఎస్టేట్ ఎందుకు నాశనమైందని ప్రశ్నించారు. బిజెపి పార్టీ 10 ఏళ్లుగా అధికారంలో ఉన్న భావద్వేగాలు రెచ్చగొట్టడం తప్ప మత పిచ్చి రేపడం తప్ప ప్రజలకు ఏమైనా మంచి చేసిందా అని ప్రశ్నించారు. పెట్రోల్ డీజిల్ ధర ఎంత పెరిగిందని బిజెపిలో జాయిన్ అయితావా లేకపోతే జైలుకు పోతావా అయితే మోది లేకుంటే ఈడి ఇదేనా బిజెపి ఇదేనా ప్రజాస్వామ్యంఅసలు ఈ దేశంలో ఏం జరుగుతుందని ప్రశ్నించారు.బిజెపి చరిత్ర చూడలేమా! గత 10లలో 157 మెడికల్ కాలేజీ మంజూరు చేసిందని రాష్ట్రానికి ఒక్క కాలేజీ కూడా మంజూరుఅలాంటి పార్టీకి ఓటు ఎన్నికయ్యాలన్నారు. 50 లెటర్ల రాసిన ఒక్క నవోదయ ఇవ్వలేదనిబిజెపి ప్రభుత్వానికి ఓటు ఎందుకెయ్యాలని ప్రశ్నించారు.



తెరాస పుట్టిది తెలంగాణ కోసమని రైతులు హరిగోసపడుతుంటే ఊరుకోనని బ్రతికి ఉన్నంత ఎపుడు ప్రజల కోసం పోరాడుతానన్నారు. 7మండలాలతో పాటు సీలేరు ప్రాజెక్టు ఐటిఐఆర్ లను బిజెపి పార్టీ ఆంధ్రప్రదేశ్ కి అప్పగించిందన్నారు. దేశంలో 30లక్షల ఉద్యగాలు ఉన్నాయని గుడి కన్ను బిజెపి ఉద్యోగాలను భర్తీ చేస్తాలేదన్నారు. ఉద్దాండాపూర్ రిజర్ వయర్ రంగారెడ్డి జిల్లా ప్రాంతం శశశ్యామలం అయితుందని ఆ ప్రాజెక్టు ఊసే కాంగ్రెస్ ప్రభుత్వం ఎత లేదన్నారు. కాసాని గెలుపు బిసిలకు మలుపు అని అన్ని వర్గాలకు న్యాయం జరుగలంటే బిఆర్ ఎస్ రావాలన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం వారిని శాలువాతో సత్కరించి జనగామ నియోజకవర్గంలో డిసిసి అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వెంటే ఉండి,రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో డిసీసీ అధ్యక్షులు కొమ్మూరి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ మరియు వరంగల్ పార్లమెంట్ స్థానాల్లో ఎంపీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేయడం ఖాయమని వాస్తవ పరిస్థితులు గురించి సిఎం రేవంత్ రెడ్డి కి వివరించినట్లు తెలిపారు.


సీఎం రేవంత్ ను శాలువాతో సన్మానిస్తున్న బనుక శివరాజ్ యాదవ్



# టెండర్లలో కొన్న ధాన్యం ఎక్కడిది అక్కడే!

**- 35 లక్షల టన్నుల్లో ఎత్తింది 5 వేల టన్నులే!**
**- 90 రోజుల గడువులో మిగిలింది 40 రోజులే**
**- ధాన్యానికి బదులుగా డబ్బుల కోసం ప్రతిపాదన**
**- క్వింటాలుకు అదనంగా రూ. 250 డిమాండ్**
**- అయోమయంలో పౌరసరఫరాల శాఖ**

హైదరాబాద్, ఏప్రిల్ 13

రాష్ట్రంలో టెండర్లలో విక్రయించిన ధాన్యం పరిస్థితి చూస్తుంటే ఓ సినిమాలోని డైలాగ్ గుర్తొస్తున్నది. టెండర్లలో ధాన్యాన్ని దక్కించుకున్న సంస్థలు తరలించేందుకు మాత్రం ససేమిరా అంటున్నాయి. మొత్తం 35 లక్షల టన్నుల ధాన్యాన్ని వేలంలో విక్రయిస్తే ఇప్పటి వరకు ఎత్తింది 5 వేల టన్నులే. దీనివెనక కూడా మాస్టర్ ప్లాన్ ఉన్నట్టు తెలిసింది. ఎక్కడ ధాన్యం అక్కడ ఉండగానే 'వ్యాపారం' పూర్తిచేసే ఆలోచనలో ఆయా సంస్థలు ఉన్నట్టు సమాచారం. ఇందుకోసం మిల్లర్లతో బేరసారాలు సాగిస్తున్నట్లు తెలిసింది. ధాన్యం విక్రయించి ఆర్థిక లోటును పూడ్చుకుందామనుకున్న పౌరసరఫరాల సంస్థకు సంస్థల తీరుతో నిరాశే ఎదురవుతున్నది. ఇటు ధాన్యం ఎత్తక, అటు డబ్బులు రాక, మరోవైపు మిల్లుల్లో చోటు లేక పౌరసరఫరాల సంస్థ పరిస్థితి గందరగోళంగా మారింది. పౌరసరఫరాల సంస్థ 2022-23 యాసంగి సీజన్‌కు సంబంధించిన 35 లక్షల టన్నుల ధాన్యాన్ని గ్లోబల్ టెండర్ల ద్వారా విక్రయించిన విషయం తెలిసిందే.

## పైసలు కట్టేదీ లేదు.. లోడెత్తేదీ లేదు

ఓ జిల్లాలో 1.75 లక్షల టన్నుల ధాన్యాన్ని టెండర్లలో ఓ సంస్థ దక్కించుకున్నది. ఇందులో 499 టన్నులను ఎత్తేందుకు మార్చి 15న ఆర్వో(రిలీజ్ ఆర్డర్) తీసుకున్నది. ఇందుకోసం సుమారు రూ. కోటి చెల్లించింది. ఇప్పటికి నెల రోజులు దాటుతున్నా 100 టన్నులు మాత్రమే తరలించి ఊరుకుంది. దాదాపు ప్రతి జిల్లాలోనూ ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. ఫలితంగా 35 లక్షల టన్నుల్లో 5 వేల టన్నులు మాత్రమే తరలించినట్టు తెలిసింది. 5 వేల టన్నుల తరలింపునకే అంత సమయం తీసుకుంటే మిగిలిన ధాన్యం తరలింపు ఎప్పుడు పూర్తవుతుందన్న సందేశాలు నెలకొన్నాయి.

## మిల్లర్లతో బేరసారాలు!

టెండర్లలో ధాన్యాన్ని దక్కించుకున్న సంస్థలు, వ్యాపారులు ఆ ధాన్యాన్ని ఎత్తకపోవడం వెనుక పెద్ద గూడుపుఠాణి నడుస్తున్నట్లు తెలిసింది. ధాన్యానికి బయట డిమాండ్ తగ్గడంతో ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తే రవాణా ఖర్చులు మీదపడే అవకాశం ఉందని, దీనిని తప్పించుకునేందుకు 'మాస్టర్ ప్లాన్' రచించినట్టు సమాచారం. లోడెత్తకుండానే 'పని' పూర్తిచేసేందుకు మిల్లర్లతో బేరసారాలు సాగిస్తున్నట్టు తెలిసింది. మిల్లర్ల వద్దనున్న ధాన్యాన్ని వారు ఉంచుకొని ఆ మొత్తాన్ని వెనక్కి ఇచ్చేలా రాయబారాలు నడుపుతున్నట్టు సమాచారం.టెండర్లలో కొనుగోలు చేసిన ధరకు అదనంగా క్వింటాలకు రూ. 200-250 వరకు ఇస్తే సరిపోతుందని ప్రతిపాదన పెట్టినట్టు తెలిసింది. మిల్లర్లు రూ. 100 ఇచ్చేందుకు సిద్ధం కాగా, వ్యాపారులు మాత్రం అది సరిపోదని చెప్తున్నట్టు సమాచారం.

మిగిలింది 40 రోజులే

టెండర్లలో ధాన్యం దక్కించుకున్న సదరు సంస్థలు కన్ఫర్మేషన్ లెటర్ ఇచ్చిన నాటినుంచి 90 రోజుల్లో మొత్తం ధాన్యాన్ని ఎత్తేయాలని పౌరసరఫరాల సంస్థ టెండర్ నిబంధనల్లో పేర్కొంది. ఇందులో భాగంగానే ఫిబ్రవరి 23న ఆయా సంస్థలకు టెండర్ కన్ఫర్మేషన్ లెటర్లు జారీచేసింది. ఈ లెక్కన ఇప్పటికే 50 రోజులు పూర్తయింది. ఇక మిగిలింది 40 రోజులే. ఈ నేపథ్యంలో మిగిలిన 40 రోజుల్లో 34.95 లక్షల టన్నులు ఏ విధంగా ఎత్తగలుగుతారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మొత్తాన్ని ఎత్తాలంటే 1.2 లక్షల లారీ లోడ్లు అవుతాయని చెప్తున్నారు.

తలలు పట్టుకుంటున్న వ్యాపారులు

ప్రస్తుత పరిస్థితులను చూస్తున్న వ్యాపారులు తలలు పట్టుకుంటున్నారు. టెండర్ల సమయంలో వ్యాపారులు సగటున క్వింటాలుకు రూ. 2 వేల చొప్పున వెచ్చించారు. ఆ సమయంలో బహిరంగ మార్కెట్లో ధాన్యం ధర రూ. 2300 వరకు పలికింది. ఆ తర్వాత కూడా అదే డిమాండ్ కొనసాగుతుందని వ్యాపారులు భావించారు. ఇప్పుడు కొత్త ధాన్యం రావడంతో డిమాండ్ తగ్గిపోయింది. గతంలో ధాన్యం అమ్ముకున్న మిల్లర్లు ఇప్పుడు కొత్త ధాన్యం కొనుగోలు చేసి ఆ లోటును భర్తీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యాపారుల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# బీజేపీ మోర్చాల మండల అధ్యక్షుల నియామకం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

బీజేపీ పార్టీ వివిధ మోర్చాల జనగామ మండల అధ్యక్షులను నియమించినట్లు బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ తెలిపారు.యువ మోర్చా మండల అధ్యక్షుడు గా కీర్తి వెంకటేష్-ఎర్రగొల్లపహాడ్,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలుగా నారం కళ్యాణి-పెద్దపహాడ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గా దండెబోయిన కుమార్-వడ్లకొండ,ఓ.బి.సి.మోర్చా మండల అధ్యక్షుడుగా బిజ్జ రమేష్-సిద్దెంకి,దళిత మోర్చా మండల అధ్యక్షుడు గా ముక్క చందు-ఓబుల్ కేశవాపురం,గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు గా కొర్ర రాజు నాయక్-కొర్రతండా,(గాన్గుపహాడ్),మైనారిటీ మోర్చా మండల అధ్యక్షుడు గా పెండ్యాల దానేల్-యశ్వంతాపూర్ లను నియమించినట్లు తెలిపారు.

# ఎన్.హెచ్.ఆర్.సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ను కలిసిన సహారా ఇండియా పరివార్ ఖాతాదారులు ఏజెంట్లు



మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్/హైదరాబాద్:

సహారా ఇండియా పరివార్ ఖాతాదారులు ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరుతూ శనివారం జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర కార్యదర్శి తోట రాజయ్య ఆధ్వర్యంలో నేషనల్ జనరల్ సెక్రెటరీ మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ని వారి స్వగృహంలో కలిసి సమస్యలు నివేదించిన తెలంగాణ జిల్లాలోని వివిధ బ్రాంచీల మేనేజర్లు.ఈ సందర్భంగా సమస్యలను సావధానంగా విన్న డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ ఈ విషయంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ ఢిల్లీ,కేంద్ర హెూంశాఖ మరియు సుప్రీంకోర్టు లీగల్ అథారిటీ ద్వారా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ వరంగల్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా సింగిరెడ్డి యశోద



మన సాక్షి గొంతుక ప్రతినిధి/వరంగల్:

జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సమక్షంలో వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శిగా శివనగర్ కు చెందిన సామాజిక ఉద్యమకారురాలు సింగిరెడ్డి యశోదను నియమిస్తూ వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవికిరణ్ నియామక పత్రం అందించారు.ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కార్యదర్శిగా నియామకమైన సింగిరెడ్డి యశోద మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ పదవికి న్యాయం చేస్తానని పేద ప్రజల పక్షాన నిలబడతానని అన్నారు.రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య,గ్రేటర్ వరంగల్ అధ్యక్షురాలు బాలినే లక్ష్మి, ప్రధాన కార్యదర్శి గోరపూడి భాస్కరరావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవికిరణ్,ఉపాధ్యక్షులు నెహ్రూనాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర,జిల్లా కమిటీల ఆదేశాల మేరకు సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు.








# బొమ్మ పడకుండానే సూపర్ చాన్స్‌లు

సినీ హీరోయిన్లకు అందం ఉంటే సరిపోదు అదృష్టం కూడా ఉండాలని అంటారు. ఒక్క సినిమా హిట్ అయితే వరుస ఆఫర్లు క్యూ కడతాయి. మొన్నటివరకు శ్రీలీలా పేరు తెగ ట్రెండ్ అవుతుంది. ఇప్పుడు మరో హీరోయిన్ పేరు టాలీవుడ్ బాగా వినిపిస్తుంది. హరీష్ శంకర్ డైరెక్షన్‌లో రవితేజ నటిస్తున్న 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుంది భాగ్యశ్రీ బోర్సే. ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగానే వరుసగా ఆఫర్స్ వస్తున్నాయి.. అందులో ఒకటి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ నటిస్తున్న సినిమా కావడం విశేషం. తాజాగా మరో క్రేజీ ఆఫర్ అమ్మడు దగ్గరకు వచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.. టాలీవుడ్ స్టార్ హీరో న్యాచురల్ స్టార్ నాని ఇటీవల సుజిత్ డైరెక్షన్ లో ఓ సినిమా చేయబోతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.. ఈ సినిమా హీరోయిన్ గా భాగ్య శ్రీని ఎంపిక చేసినట్లు, ప్రస్తుతం చర్చలు జరుపుతున్నాయని తెలుస్తుంది.. ఇది కనుక ఫిక్స్ అయితే ఇక అమ్మడు నక్క తోక తొక్కినట్లే.. ఇప్పటికే విజయ్ దేవరకొండ సినిమాలో నటిస్తుంది.. ఇప్పుడు ఈ సినిమా.. ఎంట్రీతోనే మూడు సినిమాల్లో నటిస్తుంది. ఇక ఈ అమ్మడు ఓ యాడ్ లో నటించి సినిమాలో ఛాన్స్ లను అందుకుంది.. క్యాడ్‌బరీ డైరీ మిల్క్ సిల్క్ యాడ్‌తో ఈ బ్యూటీ ఎక్కువగా ఫేమస్ అయింది. యారియాన్ 2లో ఈ బ్యూటీ యాక్టింగ్‌కి ఫిదా అయిన హరీష్ శంకర్ రవితేజ పక్కన జోడిగా ఫిక్స్ చేశాడు.. అలా తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది.. మిస్టర్ బచ్చన్, విజయ్ దేవరకొండ, నాని ఇలా ముగ్గురు స్టార్ హీరోలతో వరుస అవకాశాలు అంటే పాప లక్ మాములుగా లేదు.. మరి ఆ సినిమాలు ఏ మాత్రం హిట్ ను అందిస్తాయో చూడాలి..

# రాజ్ తరుణ్ కొత్త మూవీ

రాజ్ తరుణ్ హీరోగా తెరకెక్కుతున్న కొత్త చిత్రం రామానాయుడు స్టూడియోలో ఘనంగా ప్రారంభమైంది. రమేష్ కడుముల దర్శకుడు. మురళీధర్ రెడ్డి, కేఐటీఎన్. శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. రాశీసింగ్ నాయిక. చిత్ర ప్రారంభోత్సవానికి సినీ ప్రముఖులు దర్శకులు నక్కిన త్రినాధరావు, మారుతి, నిర్మాతలు ఎస్‌కెఎన్, వివేక్ కూచిభొట్ల తదితరులు హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి మారుతి క్లాప్ ఇచ్చారు. ప్రవీణ్ సత్తార్ కెమెరా స్విచాన్ చేశారు. నక్కిన త్రినాధరావు గౌరవ దర్శకత్వం వహించారు.ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు రమేష్ కడుముల మాట్లాడుతూ ఈ చిత్రాన్ని అక్టోబర్‌లో విడుదలకు ప్లాన్ చేస్తున్నాం. క్రైమ్ కామెడీ, స్వామిరారా, అందధూన్ చిత్రాల తరహాలో ఉంటుంది. కథ బాగా వచ్చింది. అందరికీ నచ్చుతుంది అని చెప్పారు. చిత్ర నిర్మాత కేఐటీఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ కథ చాలా బాగా వచ్చింది. ఇదే నెలలో రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుంది. మా సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. మాధవి అద్దంకి మాట్లాడుతూ సినిమా ప్లాట్ కొత్తగా ఉంటుంది. పాత్రలకు తగిన నటులు రాజ్ తరుణ్, రాశి సింగ్ అన్నారు. రాశీసింగ్ మాట్లాడుతూ కథ విన్నప్పుడు నా పాత్ర చాలా నచ్చింది అన్నారు. రాజ్ తరుణ్ మాట్లాడుతూ ఇది చాలా మంచి కథ. క్రైమ్ కామెడీ జోనర్. ఇది నాకు ఇష్టమైన జోనర్ అని చెప్పారు. ఈ చిత్రానికి సంగీతం శేఖర్ చంద్ర, ఛాయాగ్రహణం ఆదిత్య జవ్వాడి.

# సూట్.. నా బాయ్ ఫ్రెండ్‌ది

రాశి ఖన్నా టాలీవుడ్ లో బ్యూటీ ఏంజిల్. ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో ఈ యంగ్ బ్యూటీ నటించింది. ఊహలు గుసగుసలాడే చిత్రంతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన రాశి యువతలో మంచి క్రేజ్ తెచ్చుకుంది. రాశి ఖన్నా టాలీవుడ్ లో బ్యూటీ ఏంజిల్. ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో ఈ యంగ్ బ్యూటీ నటించింది. ఊహలు గుసగుసలాడే చిత్రంతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన రాశి యువతలో మంచి క్రేజ్ తెచ్చుకుంది. కానీ ఇటీవల రాశి ఖన్నాకి అంతగా కలసి రావడం లేదు. ఆమె నటించిన చిత్రాలు డిజాస్టర్ అవుతున్నాయి. ఇప్పటి ట్రెండ్ కు తగ్గట్లుగా నటించడం.. అందంతో మెప్పించడంతో రాశి క్రేజ్ బాగా పెరిగింది. బెంగాల్ టైగర్, సుప్రీం, తొలిప్రేమ, ప్రతిరోజు పండగే లాంటి హిట్ మూవీస్ రాశి ఖన్నా ఖాతాలో ఉన్నాయి. తాజాగా రాశి ఖన్నా సూట్ లో మెరిసింది. సూట్ లో కూడా రాశి ఖన్నా గ్లామర్ ఒలకబోసింది. ఇది తన బాయ్ ఫ్రెండ్ సూట్ అంటూ రాశి ఖన్నా కామెంట్ పెట్టింది. నా బాయ్ ఫ్రెండ్ నుంచి అప్పు తీసుకున్నా. ఈ లుక్ ట్రై చేశా ని కామెంట్ పెట్టింది.





Anupama Parameswaran

# గుండెల్ని పిండేస్తున్న లిల్లీ

అనుపమ పరమేశ్వరన్ పేరుకు పెద్దగా పరిచయం అక్కర్లేదు. ఇటీవల బ్యాక్ టు బ్యాక్ హిట్ సినిమాల్లో నటించింది. ఈ మధ్య టిల్లు స్క్వేర్ సినిమాలో నటించింది. ఆ సినిమా బ్లాక్ బాస్టర్ హిట్ అయ్యింది. అనుపమ పరమేశ్వరన్ టిల్లు స్క్వేర్‌తో సూపర్ హిట్ కొట్టేసింది. సిద్ధూ జొన్నలగడ్డతో సరసన అనుపమ అందాలు సినిమాకే హైలెట్ అయ్యాయి.. కలెక్షన్స్ కూడా బాగానే వసూల్ చేస్తుంది. ఇక సోషల్ మీడియాలో అనుపమ మళ్లీ అందాలతో రెచ్చగొడుతుంది. ఆ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతుంది. అనుపమ ఒకవైపు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నా కూడా సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటుంది. తన లేటెస్ట్ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంది. తాజాగా షేర్ చేసిన ఫోటోలు కూడా సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. రెడ్ శారీలో హాట్ అందాలతో లిల్లీ కుర్రకారు మతి పోగొడుతుంది. మైండ్ బ్లాక్ చేస్తున్న ఫోటోలు ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈ అమ్మడు నటించిన టిల్లు స్క్వేర్ సినిమా సూపర్ హిట్ టాక్ ను అందుకుంది. అనుపమ టాలీవుడ్ లో మీడియం రేంజ్ చిత్రాలకు క్వీన్ గా మారింది. మంచి ఆఫర్స్ అందుకుంటోంది. ఇక మలయాళంలో పాటు, తెలుగులో కూడా పలు సినిమాలలో నటిస్తూ బిజీగా ఉంది.

# ఆ డ్రెస్‌తో యూత్ పరేషాన్

హీరోయిన్లు ఒకవైపు వరుస సినిమాలు చేస్తున్నా కూడా మరోవైపు అందాలతో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. కుర్ర బ్యూటీస్ మాత్రమే కాదు, సీనియర్ హీరోయిన్లు కూడా తగ్గేదేలే అంటున్నారు.. తాజాగా మానుషి చిల్లర్ హాట్ ఫోటోలతో మైండ్ బ్లాక్ చేస్తుంది.. బ్లాక్ డ్రెస్సులో ఫోటోలను నెట్టింట అభిమానులతో షేర్ చేసింది ప్రస్తుతం ఆ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ అమ్మడు గురించి అందరికీ తెలిసే ఉంటుంది. 2017లో 'మిస్ వరల్డ్' టైటిల్ గెలిచింది. ఆ తర్వాత 2022లో 'సామ్రాట్ పృథ్వీరాజ్' సినిమాతో వెండితెరకి పరిచయమైంది మానుషి. ఈ ఏడాది విడుదలైన వరుణ్ తేజ్ ఆపరేషన్ వాలెంటైన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. మిస్ వరల్డ్ గా అందరి మనసును దోచుకున్న ఈ అమ్మడు.. హీరోయిన్ గా మాత్రం అంతగా క్లిక్ అవ్వలేదు.. తాజాగా అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ నటంచిన యాక్షన్ ఎంటర్‌టైనర్ బడే మియాన్ ఛోటే మియాన సినిమాతో మరోసారి వెండితెర ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తాజాగా సోషల్ మీడియాలో హాట్ అందాలతో ఆకట్టుకొనే ప్రయత్నం చేసింది.. బ్లాక్ ఔట్‌ఫిట్ లో అందాలు ఆరబోసింది.. పొట్టి గౌను లో ఎద అందాలను, థైస్ అందాలతో హాట్ ట్రీట్ ఇచ్చింది.. బ్లాక్ డ్రెస్సులో అమ్మడు అందాలు యూత్ ను బాగా ఆకట్టుకున్నాయి.. దాంతో ఈ ఫోటోలు క్షణాల్లో వైరల్ అవుతున్నాయి.. మీరు ఒక ఒక లుక్ వెయ్యండి..

